# నిజామాబాద్-కామారెడ్డి



సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



శనివారం 04 మే 2024 02 పేజీలు

## ఓటు సెల్ఫీ పాయింట్ ప్రారంభించిన కలెక్టర్ జితేష్ పాటిల్

**కామారెడ్డి, మే 3,సూర్య మేజర్ న్యూస్**

ఓటు ప్రాముఖ్యత, అదనంగా ఒక గంట పోలింగ్ సమయం పెంపుపై ప్రజలలో అవగాహన నిమిత్తం గ్రామాలలో ఆడియో ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి




పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు నిర్భయంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటువేసేందుకు అని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మే 13 న ఉదయం 7 నుండి సాయంత్రం 6 జరిగే పోలింగ్ లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా వంద శాతం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి ఓటు ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసేలా అవగాహన కల్గిస్తున్నామన్నారు. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రం, బూత్ నెంబరు వివరాలు తెలుసుకొనుటకు నిరంతరం పనే చేసే హెల్ప్ లైన్ 1950 నెంబరు ద్వారా కానీ, www.voters.eci.gov.in, www.ceotelangana.nic.in ద్వారా గాని, ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా కానీ తెలుసుకోవచ్చన్నారు.

## వివిధ పనులను గుర్తించి ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి

**- పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ**



**కామారెడ్డి ,మే 02,సూర్య మెజర్ న్యూస్**

ఉపాధి హామీ పథకం కింద ప్రజలకు అవసరమైన వివిధ పనులకు గుర్తించి కూలీలను కూలీలకు ఉపాధి కల్పిస్తూ కనీస వేతనం 300 రూపాయలు చెల్లించేలా చూడాలని రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ అధికారులకు సూచించారు చందర్ నాయక్ తో కలిసి కూలీల ఆధార శాతం కనీస వేతనం పని ప్రాంతంలో సౌకర్యాలపై ఎంపీడీవోలు టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని మండలాలలో కూలి కూలీల హాజరు కనీస వేతనం చాలా తక్కువ ఉందని రాబోయే వారం రోజుల్లో సమీక్షించి ఆదర్శ శాతం కనీసం వేతనం పెంచిన చర్యలు తీసుకుంటామన్నారు.. అదేవిధంగా ఉపాధి కూలీలకు తగలకుండా మంచినీరు ఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు .ఈ సమావేశంలో కామారెడ్డి మాచారెడ్డి రాజంపేట రామారెడ్డి మండలాల్లో ఎంపీడీవోలు ఏపీ వాళ్ళు టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

### అశోక్ నగర్ కాలనీలో గేటు పడితే అరగంట ఆగాల్సిందే!

**కామారెడ్డి ,మే 02,సూర్య మెజర్ న్యూస్**

కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో గల రైల్వే గేట్ పడితే ప్రజలు అరగంటకు ఎక్కువే ఆగాల్సి వస్తోంది. నిత్యం పలుమార్లు ఈ రైల్వేగేటు పడడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజు ఉదయం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ఉద్యోగులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు.



## వాతావరణ శాఖ హెచ్చరికతో ధాన్యాన్ని రాత్రి వేళలో కూడా భారీగా కొనుగోలు నిర్వహిస్తాం... జిల్లా కలెక్టర్





**కామారెడ్డి,మే 3,మేజర్ న్యూస్**

రాబోయే మూడు రోజుల్లో జిల్లాల్లో ఒక మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ధాన్యాన్ని రాత్రి సమయంలో కూడా లిఫ్ట్ చేయవలసిందిగా జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు కేంద్ర నిర్వాహకులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కామారెడ్డి రామారెడ్డి మండలాల్లో వివిధ కొనుగోలు కేంద్రాలను బాయిల్డ్ రైస్ మిల్లులకు ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వాహకులకు రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు .ముందుగా కామారెడ్డి మండలంలోని గర్గుల్లో కేంద్రాన్ని రామారెడ్డి మండలంలోని రెడ్డి పేట ,పలవాయి ,రామారెడ్డిలలో కొనుగోలు కేంద్రాలను, రెడ్డిపేటలోని భాగ్యలక్ష్మిలను ఈ సందర్భంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి కేంద్ర ంలో వసతులు ఏర్పాట్లు, పేమెంట్ విషయాలలో ఆరా తీయగా ధాన్యంతూకం వేసిన మూడు రోజుల్లో ఖాతా డబ్బులు జమ కావడంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ ఈనెల ఐదు నుండి ఏడు వరకు వర్షాలు పడే సూచనలు ఉన్నందున ధాన్యం తడవకుండా రైతులు అప్రమత్తంగా ఉండి ఎత్తు పొలాలపై దాన్యం నుంచి తార్పాలిన్లు కప్పాలని అధైర్యపడవద్దని సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని రాత్రి పొద్దుపోయే కూడా ట్యాగ్ చేసి మిల్లులకు తరలించామని నిర్వాహకులకు, అదనంగా హమాలీలను ఏర్పాటు చేసుకొని లారీల్లో వెంటనే ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు.రైతులకు అవసరమైన వైఎస్సార్లు కేంద్రాలలో అందుబాటులో ఉంచుకోవాలని కేంద్రాన్ని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం మిల్లులకు తరలించాలని రెండు రోజుల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని ఈ సందర్భంగా వారు ఆదేశించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

**బిక్కనూర్ మే 03 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని భాగీర్తిపల్లీలో కొనసాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను శుక్రవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల రిజిస్టర్ పట్టికను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్ర సహాయకులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటితోపాటు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామని క్షేత్ర సహాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాధిక, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.



## విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

**బిక్కనూర్ మే 03 సూర్య మేజర్ న్యూస్:**

విద్యుత్ ప్రమాదాల నివారణపై శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో రైతులకు, విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడిఏ కిరణ్ చైతన్య మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభాలు వంగితే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, విద్యుత్ మోటార్లు బిగించేటప్పుడు రైతులు విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వర్షాకాలంలో వర్షాలు కురిసినప్పుడు జాగ్రత్తలు పాటించాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణ పై కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ లు శ్రీనివాస్, రామలక్ష్మి, విద్యుత్ సిబ్బంది, రైతులు విద్యుత్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



### ఇక పెళ్లి కార్యాలకు


# మూడు నెలలు సెలవులే...!!

**- శుభకార్యాలపై ఆధారపడి బ్రతికే వారికి పాపం తిప్పలే. తిప్పలు....?- వేద పురోహితులు ప్రణయ్ జ్యోషి**

**ఎల్లారెడ్డి 03 మే. సూర్య మేజర్ న్యూస్**

మూఢాలు, ఆషాఢం కారణంగా వచ్చే మూడు నెలల పాటు ముహూర్తాలు లేవంటున్న వేద పండితులు ప్రణయ్ జోషి శుభకార్యాలపై బతికే వారికి ఇక తిప్పలే తిప్పలు మూడు నెలల పాటు పెళ్లిళ్ల తో సహా ఇతర శుభకార్యాలు నిర్వహించడం కుదరదని వేద బ్రాహ్మణోత్త పురోహితుడు ప్రణయ్ జోషి శుక్ర వారం సూర్య మేజర్ న్యూస్ కు తెలిపారు. మూడు నెలల పాటు శుభకార్యాలు లేకపోతేచిరువ్యాపారుల ఉపాధికి గండి,పడనుంది తగ్గనున్న పెళ్లిళ్ల షాపింగ్స్ సేల్స్ పడిపోతుంది నీ వ్యాపారవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుసాధారణంగా ఎండాకాలంలో శుభకార్యాలు ఎక్కువగా జరుగుతుంటాయి. కానీ ఈసారి మాత్రం పెళ్లిళ్లు సహా ఇతర శుభ కార్యక్రమాలకు అనూహ్యంగా బ్రేక్ పడనుంది. వచ్చే మూడు నెలలపాటు శుభ ముహూర్తాలు ఏమీ లేకపోవడమే అందుకు కారణమని వేద పండితులు అంటున్నారు.ఏప్రిల్ 29 నుంచి మూడు నెలలపాటు వైశాఖ, జ్యేష్ట, ఆషాఢ మాసాల్లో గురు,శుక్ర మౌఢ్యమి వల్ల సుముహూర్తాలు ఉండవని వేద పురోహితుడు ప్రణయ్ జోషి వివరిస్తున్నారు. దీనివల్ల వివాహాలతోపాటు నూతన గృహ ప్రవేశాలు, దేవతా విగ్రహ ప్రతిష్టాపనలు, శంకుస్థాపనల లాంటి శుభకార్యాలను జరపడం సాధ్యంకాదని తెలియజేస్తున్నారు.సూర్య కాంతి గురు గ్రహంపై పడినప్పుడు గురు మౌఢ్యమి, శుక్ర గ్రహంపై పడితే శుక్ర మౌఢ్యమి సంక్రమిస్తుందని వేద పండితులు అంటున్నారు. ఫలితంగా ఆయా గ్రహాల గమనం తెలియక శుభ ముహూర్తాలు పెట్టడం కుదరదని పేర్కొంటున్నారు.వేద పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 28 చైత్ర బహుళ చవితి ఆదివారం నుంచి జులై 8 ఆషాఢ శుద్ధ తదియ సోమవారం వరకు శుక్ర పౌఢ్యమి ఉంది. అలాగే గురు పౌఢ్యమి మే 7 చైత్ర బహుళ చతుర్దశి మంగళవారం నుంచి జూన్ 7 జ్యేష్ఠ శుక్ల పాడ్యమి గురువారం వరకు కొనసాగనుంది.గురు, శుక్ర మూఢాల్లో నూతన శుభకార్యక్రమాలు చేయడం మంచిది కాదని పండితులు సూచిస్తున్నారు. ఇక జులై 6 నుంచి ఆగస్టు 4 వరకు ఆషాఢ మాసం ఉండటంతో ఎలాగూ పెళ్లిళ్లు సహా ఇతర శుభకార్యాలు నిర్వహించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. మూఢాలు, ఆషాడ మాసం వల్ల శుభకార్యాలకు బ్రేక్ పడటం పూలు, పండ్లు . వీడియో గ్రాఫర్లు వంటవారు డెకరేషన్ చేసేవారు టెంట్ హౌస్ నిర్వహించేవారు వెయిటర్స్ .లాంటివారు జీవనం సాగించే చిరువ్యాపారుల ఉపాధిపై పెద్ద దెబ్బే. చూపనుంది. వారి వారి వ్యాపారం మందగించనుంది. అలాగే బాజాభజంత్రీలు, బ్యాండ్ మేళాలు. డప్పు వాయిద్యాలు, డీజేలు, బారాత్ లు నిర్వహించే కళాకారుల ఉపాధికి మూడు నెలలపాటు గండిపడనుంది. నూతన వస్త్రాలు, బంగారు ఆభరణాల కొనుగోళ్లపై భారీగా ప్రభావం చూపనుంది .ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులకు ఆశించిన గిరాకీ లేక ఉసూరుమనే పరిస్థితి నెలకొంది. మూడు నెలల పాటు పాపం తిప్పలే తిప్పలు.అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## పెద్ద మల్లారెడ్డి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారులు



**బిక్కనూర్ మే 03 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ మరియు విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే బిక్కనూర్ మండల కేంద్రంలో కూడా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని డాటా ఎంట్రీ చేసి రైస్ మిల్ కు త్వర త్వరగా పంపించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను త్వరగా రైతుల ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల కల్పన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డ్యూటీ కిష్టయ్య, పెద్ద మల్లారెడ్డి సొసైటీ సీఈవో మోహన్ గౌడ్, బికనూర్ సీఈవో నర్సింలు, సిబ్బంది గంగా రాములు రైతులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఆరోగ్య సేవలు



**బిక్కనూర్ మే 03 సూర్య మేజర్ న్యూస్:**

ఈనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో వైద్య సేవలను ఏర్పాటు చేస్తామని, మండల వైద్యాధికారి యెమీమా చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశాడే సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలనీ దృష్టిలో ఉంచుకొని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఒకరోజు శిక్షణ ఇచ్చినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆదర్శ్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం హేమలత, మాధవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న ఈవీఎంలు -పార్టీ నాయకుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ కు తరలింపు



**కామారెడ్డి,మే 03, సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం కామారెడ్డి క్జిల్లా కేంద్రానికి ఈవీఎంలు ఆయా రాజకీయ నాయకుల సమక్షంలో ఆయా నియోజకవర్గాలకు చెందిన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్గో బస్సులో జిల్లాకు చేరుకున్నాయి. జుక్కల్ నియోజకవర్గం 319ఎల్లారెడ్డి నియోజకవర్గానికి 338 కామారెడ్డి నియోజకవర్గానికి 333 ఈవిఎం లు పంపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి వార్డు కౌన్సిలర్ అవధూత నరేందర్ ,కాశీ మల్లీ ఎన్నికల విభాగం అధికారులుఉమలత ఇందిరా ప్రియదర్శిని, సంతోష్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరె కటికల అభివృద్ధికి కృషి చేస్తాం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి,మే 03, సూర్య మేజర్ న్యూస్**

ఆరెకటికల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు శుక్రవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలిని కలిసిన ఆరెకటికల పలు జిల్లా అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఆరెకటికల కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మహమ్మద్ అలీ షబ్బీర్ కువినతిపత్రం సమర్పించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మందు ఇస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వెరీ ఓట్లను వాడుకొని ఆరికటికలను పట్టించుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి మీరు మోసం చేస్తున్న వృత్తి అభివృద్ధికి కృషి చేస్తున్న మాంసాన్ని వేరే దేశాలకు ఎగుమతి చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చి మర్చిపోయారు తెలంగాణ రాష్ట్రంలో ఆరెకటికలు 20 లక్షల మంది ఉంటారని అంచనా టిఆర్ఎస్ వారిని ఓటు బ్యాంకు వాడుకొని పార్టీ కార్యకర్తలు కానీ చూస్తూ అవసరానికి వాడుకునే బానిసలుగాచూశారు. చూశారు.అరె కటిక వర్గాల రాజాధికారంలో రాజ్యాధికారంలోవతా వారి రాజైసధికారంలోవరికి ప్రత్యేకకార్పొరేషన్ ఏర్పాటు కె ఎప్పటి నుంచో కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుందని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరెకటికలకు కార్యకర్తలను ఘనంగా చేసి మీకు రావాల్సిన మాటలను అందిస్తామని తెలిపారు .అలాగే మీకు ఉపాధి కల్పించే దిశగా మటన్ టెండర్లు కేటాయించి మీకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్య కటిక సంఘం నాయకులు కన్నయ్య ఆధ్వర్యంలో జిల్లాలు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ

### - జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు

**రామారెడ్డి , ఏప్రిల్ 3 , సూర్య మేజర్ న్యూస్ :**

రాబోయే మూడు రోజులల్లో జిల్లాలో ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో ధాన్యాన్ని రాత్రి సమయంలో లిఫ్ట్ చేయవలసినదిగా జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు కొనుగోలు కేంద్రాల నిర్వాహకు లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రామారెడ్డి మండలాలలోని వివిధ కొనుగోలు కేంద్రాలను, బాయిల్డ్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు చేశారు. ముందుగా కామారెడ్డి మండలంలోని గర్గుల్‌లో కేంద్రాన్ని, రామారెడ్డి మండలంలోని రెడ్డిపేట్, ఉప్పల్ వాయి , రామారెడ్డి లలో కొనుగోలు కేంద్రాలను, రెడ్డిపేట లోని భాగ్యలక్ష్మి బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖీ అయి కేంద్రంలో వసతుల ఏర్పాట్లు, పేమెంట్ విషయమై ఆరా తీయగా ధాన్యం తూకం వేసిన మూడు రోజులల్లోగా ఖాతాలో డబ్బులు జమకావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భంగా డీఎస్ ఓ మాట్లాడుతూ ఈ నెల 5 నుండి 7 వరకు వర్షాలు పడే సూచనలున్నందు న ధాన్యం తడవకుండా రైతులు అప్రమత్తంగా ఉండి ఎత్తు పల్లాలపై ధాన్యం ఉంచి టార్పాలిన్లు కప్పాలన్నారు. రైతులు అధైర్యపడవద్దని సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని రాత్రి పొద్దు తేడ లేకుండా ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని నిర్వహకులకు, అదనంగా హమాలీలలను ఏర్పాటు చేసుకొని లారీలు వచ్చిన వెంటనే ధాన్యం ఆన్ లోడ్ చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. రైతులకు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లు కేంద్రాలలో అందుబా టులో ఉంచుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ఎనబై నుండి ఎనబైఐదు శాతం అవుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ధాన్యం మిల్లులకు తరలించిన రెండు రోజులల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు పడేలా చూడాలన్నారు.